# అరేంజ్‌డ్ మారేజ్

— విజయలక్ష్మి (పరి) గొంపు

రకరకాల ఆభరణాలతో
కంచి పట్టుచీరతో పేరుకు తగినట్లు మేలిమి బంగారు తీగెలా వెలిగిపోతూంది స్వర్ణలత.

ఖరీదైన అలంకారాలతో, రంగురంగుల లైట్లతో, సుమారు వెయ్యిమంది అతిథులతో, పెళ్ళికూతురుతో పోటీపడుతూ పెళ్ళిపందిరి కూడా జిగేల్ మని వెలిగిపోతూంది.

తన మాటల్లో ఆశు కవిత్వం, నడకలో రాయంచ గమనం చూపించి ఎందరో యువకుల హృదయాల్లో చోటు చేసుకుని, వారందరి మనసులో పెళ్ళి కొడుకు అజయ్ పై అంతులేని అసూయని కలిగించిన స్వర్ణలత, నూతన భవిష్యత్తుపై ఆశలు కళ్ళలో మెరుస్తుండగా ముగ్ధత్వం మూర్తీభవించినట్లు పెళ్ళిపందిరిలో కూర్చుని ఉంది.

పెళ్ళికి వచ్చిన బంధువులు స్నేహితులు ఈ పెళ్ళి గురించి గుసగుసలాడుకుంటున్నారు.

"జానకిరాం గారు ఏం చూసి పిల్లనిస్తున్నారో ఏమిటో? చిన్నప్పుడే తల్లితండ్రులు పోతే పిన్ని, బాబాయి దగ్గర పెరిగాడట. తల్లితండ్రులు లేరు. ఆస్తి పాస్తులు లేవు. అబ్బాయి చూస్తే కలుపుగోరుగా ఉండే రకంలా లేదు. ముఖాన కనీసం చిరునవ్వయినా లేదు. అలాంటి పిల్లని చేసుకోగలుగుతున్నందుకు ఎంత సంతోషంగా ఉండాలి?!"

"అజయ్ మైనస్ మెడికల్ డిగ్రీ ఈజీక్వాల్టు జీరో..." ఒక యువ మాథమెటీషియన్ కామెంట్ విసిరాడు.

"ఇల్లరికం ఉంచుకుని ప్రాక్టీసు ఒప్పచెపుదామని జానకిరాం ఉద్దేశం కాబోలు. జానకిరాం సంపాదిస్తున్న ఆస్తి వాళ్ళకి చాలదా? పెళ్ళి కొడుక్కి వేరే ఆస్తి పాస్తులెందుకు?"

జానకిరాంగారు పెళ్ళి ఏర్పాట్లు చూడటంలోను, ఒంట్లో బాగుండలేదని విడిదిలో పడుకున్న పెళ్ళికొడుకు పిన్ని లీలకు వైద్య పరీక్షలు, సదుపాయాలు చేయడంలోను హడావుడి పడుతున్నారు.

ఎవరి గొడవలో వారుండగానే ముహూర్తం సమయానికి మంగళవాయిద్యాల మధ్య పురోహితుడి మంత్రాలతో స్వర్ణలత అజయ్ లు దంపతులయిపోయారు.

* * *

శోభనం గది మల్లెపూలు, అగరొత్తులతో పరిమళించి పోతూంది.

పట్టు లాల్చీ, కుర్తా వేసుకుని అజయ్ పందిరి మంచంమీద కూర్చున్నాడు. అతని మనసు క్షణక్షణం పెళ్ళి కూతురు రాకకోసం ఎదురు చూడడం లేదు!

స్వర్ణ రాని ప్రతి క్షణం రిలీఫ్ నిస్తూంది.

పెళ్ళి కుదిరిన దగ్గర నుంచి స్వర్ణ మీద కోరిక కలిగించుకోవాలని ప్రయత్నిస్తూనే ఉన్నాడు. కాని సాధ్యం కావడంలేదు.

**షాక్ నుంచి తేరుకుని ఆలోచిస్తే ఇదంతా కుంటిసాకు లాగా అనిపించింది స్వర్ణకి. సినిమాల్లో పాటలు పాడినట్లు తొలిరేయి మధురంగా ఉండకపోవచ్చునని, ప్రతి స్త్రీకి కొంత పెయిన్‌ఫుల్‌గా ఉండవచ్చునని ఊహించింది......**

పెళ్ళిచూపులనాడే సంపూర్ణ యవ్వనవతియైన ఇరవైయేళ్ళ స్వర్ణ పసిపిల్లలా అనిపించింది.

కాని బాబాయి పెళ్ళి చూపులకి ముందురోజు రాత్రి నిదానంగా "జానకిరాం గారంతంటివారు నీకు పిల్లనిస్తానన్నారంటే కాదనడం సిరిరా మోకాలొడ్డడమే అవుతుంది. మీ అమ్మ, నాన్న కుటుంబం అంతా వారిని చూసి గర్వించే స్థాయికి వచ్చారు. కాని అందరి దృష్టి తగిలి అర్ధాంతరంగా ఆక్సిడెంటులో పోవలసివచ్చింది. నిన్ను కన్నకొడుకులా పెంచి, ప్రయోజకుడిని చేసి నా శాయశక్తులా నీ శ్రేయస్సు కోసం ప్రయత్నిస్తానని అన్నయ్యకి మాట యిచ్చాను. నీవు ఎవరినయినా ప్రేమిస్తే చెప్పు. ఆ అమ్మాయికి ఇష్టమయితే కులమతాలు, ఆస్తిపాస్తుల ప్రసక్తి లేకుండా నీ పెళ్ళి జరిపిస్తాను. లేకుంటే నువ్వు ఈ పెళ్ళికి ఒప్పుకుంటే బాగుంటుంది. నేను జానకిరాంగారికి దాదాపు మాటిచ్చేశాను. రేపు సాయంత్రమే పెళ్ళి చూపులు. పిన్ని, నువ్వు, నేను కలిసి వెళదాం రడీగా ఉండండి." అన్నాడు.

అజయ్, లీల సోఫాలో కూర్చుని టి.వి. చూస్తున్నారు.

ఇది వినగానే ఇద్దరి మధ్య బాంబు పడినట్లు అదిరి పడ్డారు.

లీలవైపు చూసాడు రక్షించమన్నట్లుగా.

"అజ్జీకి అప్పుడే పెళ్ళికేం తొందర వచ్చిందండి? నిండా పాతికేళ్ళయినా లేవే?"

"వీడికి ముప్పయి ఏళ్ళు వచ్చేవరకు జానకిరాంగారి కూతురు ఉంటుందా? ఇంతకన్నా మంచి కారణం ఏమయినా ఉంటే చెప్పండి. వినడానికి సిద్ధంగా ఉన్నాను." అన్నాడు గుచ్చి చూస్తూ. ఎందుకో ఆ చూపు ఇద్దరినీ కలవర పెట్టింది.

"నా పి.జి. అవ్వాలని" ... నసిగాడు అజయ్.

"తను కూడా చదువుకుంటుంది... బాగా ఆలోచించు అజయ్. నీ మంచి కోరే చెపుతున్నాను. ఈ సంబంధం కాదనడం నాకేమాత్రం ఇష్టంలేదు. నేవలా రామారావంటికి వెళ్ళివస్తాను." అంటూ లాల్చీవేసుకుని వెళ్ళిపోయాడాయన.

"బాబాయికి అనుమానం వచ్చిందంటావా?" అన్నాడు తను లీల గుండ్రని బిగువైన వక్షోజాల మధ్య తలపెట్టి ఆమె తెల్లని పక్క మడతల్లో వేళ్ళు జొనిపి కదుపుతూ.

"మీ బాబాయికి అంత తెలివితేటలుంటాయని అనుకోను. ముందుజాగ్రత్త కోసం ఈ పెళ్ళికి సంతోషంగా ఒప్పుకోవడం మంచిది. నాకు పెళ్ళవడం మన సంబంధానికి అడ్డొచ్చింది కనకనా నీ పెళ్ళికి సంతోషంగా ఒప్పుకోవడం మంచిది. నాకు పెళ్ళవడం మన సంబంధానికి అడ్డొచ్చింది కనకనా నీ పెళ్ళి అడ్డు రావడానికి?" అంది లీల నెమ్మదిగ అజయ్ తొడల మధ్యనుంచి నడుము వరకు ఎడమ చేతితో రాస్తూ కుడి చేతిని అతని మెడ చుట్టూవేసి.

"లీలావతి గారి ఆజ్ఞ" అన్నాడు ఆమె పైట తీసి జాకెట్లోనుంచి చేయిపెట్టి మొనదేరిన వక్షాన్ని గట్టిగా నొక్కుతూ.


"పిల్లాడికి మోటుసరసం కావాలి కాబోలు" అంటూ అజయ్ చెవిని నోట్లో పెట్టుకుని నెమ్మదిగా కిటిక్కున కొరికింది.

"బాబాయి రామారావు దగ్గరకు వెళితే గంటకిగాని తిరిగిరాడు. బెడ్ రూంలోకి పోదామా?" అన్నాడు ఆమె బ్లవుజ గుండీలు ఒక్కొక్కటి తీస్తూ.

నల్లని బ్లవుజ గుండీలు విడగానే పాలరాతి కలశాల్లా ఆమె పాలిండ్లు బయట పడ్డాయి. నలభయ్యేళ్ళు దగ్గర పడినా ఏమాత్రం బిగువు సడలని ఆమె పుష్టికరమైన దేహం నిగనిగలాడిపోతూంది.

"అబ్బ! అంత దూరం ఎందుకు?" అని గునుస్తూ సోఫామీద నుంచి కిందకి జారింది లీల.

ఆ జారడంలో ఆమె చీర తొడలపైవరకు లేచింది. ఆమె అలా ఖజురహో శిల్పంలా నేలమీద పడి ఉండి మత్తెక్కిన కళ్ళతో చూస్తుంటే పట్టలేని కోరికతో ప్రక్కన చేరాడు అజయ్. ఇద్దరిలో రేగిన కోరిక చల్లారేక ఇద్దరూ లేచి బట్టలు వేసుకుని సోఫాలో



కూర్చున్నారు.

"అజ్జీ!"

"ఊ" అన్నాడు మగతగా.

అజయ్ తల తీసి తన ఒడిలో పెట్టుకుని అతని చెక్కిలి నిమురుతూ "పెళ్ళి అయితే ఈ పిన్నిని మరిచిపోతావేమో! నిన్ను చూడకుండా నేను ఒక్కరోజయినా ఉండలేను అజ్జీ!" అంది లీల అజయ్ కన్నులమీద సున్నితంగా ముద్దుపెడుతూ.

"ఇన్ని సంవత్సరాల్లో నా గురించి ఇంతేనా అర్థం చేసుకున్నది? నా రతీదేవి లీలావతిని మరవడం నావల్ల జరిగే పనేనా? నా జీవితంలో ఆనందం చవి చూసింది. నీ దగ్గరే కదా! మెడికల్ స్కూల్లో ఎన్ని ట్రిప్పులు, ఎక్స్‌కర్షన్స్ నీకోసం మానేశానో నీకు తెలియదా? ఈ పెళ్ళి చేసుకోవాలని నాకు ఎంతమాత్రం లేదు. ఆ అమ్మాయి మన సంబంధాన్ని ఎలా తీసుకుంటుందో ఏమిటో?"

"ఏమీ పరవాలేదు. ఒకసారి పెళ్ళయ్యాక నువ్వు ఎలా ప్రవర్తించినా ఆమె సర్దుకు పోవలసిందే. మన బంగారం మంచిదయితే... అన్నట్లు నా బంగారం నా కన్యాయం చెయ్యడని నాకు నమ్మకముంది." ఆమె గొంతులో నిమిషం క్రితం ధ్వనించిన దీనత్వం, భయం మాయమై ధైర్యం చోటు చేసుకుంది.

* * *

టెంత్‌క్లాస్ పరీక్షలు రాసి ఆ రోజు తల్లితండ్రుల కోసం ఎదురుచూస్తున్నాడు అజయ్. అక్కడినుంచి ఇక విముక్తి అనగానే సంతోషంగా ఉంది. ఈ స్కూల్లో చదవడం తనకి బొత్తిగా ఇష్టంలేదు. కాని అమ్మ, నాన్నగార్లు రెసిడెన్షియల్ స్కూలర్లవడంతో తను కూడా చదువులో బాగా పైకి రావాలని ఈ స్కూల్లో తెచ్చివేశారు. తనకి ఫస్టుక్లాసు వచ్చిన క్లాసులో చివరి రాంక్‌కి దగ్గరలో ఉండేవాడు. అందరూ తెలివైనవాళ్ళు, ఏదో ఒక టాలెంటు ఉన్న వాళ్ళు అవడంతో తనకి అసలు గుర్తింపు లేకుండా పోయింది. సెలవులకి ఇంటికి వచ్చినప్పుడు అమ్మ, నాన్న ప్రేమగా చూసినా వారి అటెన్షన్‌ని, తోటి స్కాలర్లతోటి స్టూడెంట్సుతోటి పంచుకోవాల్సి వచ్చేది.

మరునాడు అమ్మ నాన్నలకు బదులుగా బాబాయి అమ్మ నాన్నలకు ఆక్సిడెంట్ అయి అమ్మ పోయిందని, నాన్న ప్రమాద పరిస్థితిలో ఉన్నాడని దుర్వార్త మోసుకుని వచ్చాడు. ఇద్దరు వెళ్ళి అజయ్ నాన్నని చూసారు. వారికోసమే ఎదురుచూస్తున్నట్లు అజయ్ ని బాబాయి కప్పగించి కన్ను మూశారాయన.

అన్నా వదినలకి అంత్యక్రియలు జరిపించాక అజయ్ ని తమతో తీసుకు వెళ్దామని అన్నప్పుడు లీలావతి తనకు ఇష్టంలేదని ఖచ్చితంగా చెప్పింది. కాని అజయ్‌కి గార్డియన్‌గా ఉండడం వలన ఆర్థికంగా లాభమే తప్ప నష్టంలేదని, అజయ్ 18 ఏళ్ళు వచ్చాక తను సంతకం పెడితే అంతా తమ స్వంతం కావచ్చునని తెలిశాక అజయ్‌ని ఆనందంగా తమ ఇంటికి ఆహ్వానించింది.

ముప్ఫయి ఏళ్ళ వయసులో మిసమిసలాడే అందంతో అనుక్షణం తనకు కావలసినవి సమకూరుస్తూ, తనకు ఇష్టమైన వంటలు తెలుసుకుని చేసి పెడుతూ ఉండే పిన్ని లీలావతి అంటే అజయ్ మనసులో అంతులేని ఆరాధన ఏర్పడ సాగింది.

రెండు సంవత్సరాలు గడిచాయి. అజయ్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి. మెడికల్ ఎంట్రన్సుకి ప్రిపేర్ అవుతున్నాడు. పిన్ని దగ్గరుండి తినిపించే ఆహారంవలన తోటి స్నేహితులతో ఆడే ఆటలవలన అనుకూలమైన

పరిసరాలవలన అజయ్ ఆరడుగుల పొడుగుతో బిగువైన కండరాలతో నూనూగు మీసాలతో మగసిరి ఉట్టి పడుతూ తయారయ్యాడు.

శీల ముప్పయి రెండేళ్ళ వయసులో సంపూర్ణమైన ఆరోగ్యంతో సెక్సువల్ పీక్‌కి చేరడానికి దగ్గరలో ఉంది. నలభయ్యేళ్ళు దాటి ఉదయంనుంచి రాత్రి 9 గంటల వరకు పని చేస్తూ రొమాంటిక్ ఫీలింగ్స్ అన్నీ వదిలేసిన భర్త వలన కావలసిన తృప్తి పొందలేకపోతోంది.

స్త్రీలకు 30 — 40 ఏళ్ళ మధ్య, పురుషులకి 16 — 19 ఏళ్ళ మధ్య సెక్సువల్ పీక్ వచ్చేట్లయితే తన కన్న పదేళ్ళు పెద్దవాడైన మగవాడ్ని మొగుడిగ కట్టబెట్టే ఆచారం ఎలా వచ్చిందోనని ఆలోచించేది శీల.

మొక్కుబడిగ తన పక్కన పడుకుని మూడు నిమిషాల్లో తన ఆవేశాన్నంతా చల్లార్చుకుని లేచిపోయే భర్త తనకి సరిజోడు కాదనిపించేది.

ఆకర్షణీయంగా ఎదుగుతూ, అమాయకత వెల్లివిరుస్తూ, తనపై అంతులేని ఆరాధన చూపించే అజయ్ ఈ వ్యవస్థ తనకు చేసిన అన్యాయానికి బాధపడుతూ తనకిచ్చిన అమూల్య కానుకలా అనిపించసాగింది.

పదిహేడేళ్ళ నిండు యవ్వనంలో ఉన్న అజయ్ మాత్రమే తనకు సరియైన జోడీ అనుకుంది శీల. ఒకసారి కోరిక కలిగాక దాచుకోవడం కష్టమే. చూపులో, స్పర్శలో, మాటల్లో శీల ఉద్దేశం అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. అప్పుడే రెక్కలొచ్చి పువ్వుమీద వాలడానికి ఉత్సాహ పడుతున్న తుమ్మెదలాంటి పరిస్థితి అజయ్‌ది. శీల స్పర్శ, చూపులు ఆనందం కలిగిస్తున్నా ఏంచెయ్యాలో, ఎలా చెయ్యాలో తెలియని అయోమయంలో ఉన్నాడు అజయ్.

వావి వరుసలు, నీతి నియమాలు గురించి ఆలోచించదగిన వయసు కాని, వివేకంగాని లేవు అజయ్‌లో.

ఆ రోజు శుక్రవారం. శీల స్నానం చెయ్యడానికి వెళ్ళింది. అజయ్ లివింగ్ రూములో కూర్చుని మెడికల్ ఎంట్రన్సుకి ప్రిపేర్ అవుతున్నాడు.

"అజయ్!" బాత్‌రూంలోనుంచి పిలుపు వినిపించింది.

అప్పుడప్పుడు తువ్వాలు కోసమో, పసుపుకోసమో శీల పిలవడం, అజయ్ తలుపు సందులోనుంచి అందించడం జరుగుతూ ఉంటుంది.

ఆ రోజు ఆమె అతనికి ఎన్నో నేర్పింది. అతడు ఆమెకి తన సర్వం ఇచ్చాడు. ఆనాటినుంచి ఇస్తూనే ఉన్నాడు. ప్రతిరోజు తామిద్దరు కలిసే సమయం కోసం తపిస్తూనే ఉన్నారు.

మెడికల్ కాలేజీలో జాయిను అయినా కాలేజీ కాగానే తిన్నగా ఇంటికి వచ్చి శీల దగ్గర వాలేవాడు. తొలి యవ్వనంలో ఉన్న కాలేజీ అమ్మాయి లెవరూ. అజయ్‌ని ఆకర్షించలేకపోయారు. ప్రయోజనం లేకపోయినా అమ్మాయిలకి బీట్లు కొట్టే క్లాసుమేట్లని చూసి నవ్వుకునేవాడు.

బాబాయికి అన్యాయం చేస్తున్నట్లు అనిపించినా ఏదో విధంగా తనకి తాను సర్ది చెప్పుకునేవాడు.

* * *

అజయ్ భయపడిన క్షణం రానే వచ్చింది. తెల్లని ధర్మవరం పట్టు చీరతో మల్లెపూలతో రవ్వల నెక్లెస్‌తో రాత్రికే వెలుగునిస్తున్నట్లు గదిలోనికి ప్రవేశించింది స్వర్ణ.

ఆమెకేసి చూస్తూ మొదటిసారిగా మగవాడిగా పుట్టినందుకు బాధ పడ్డాడు అజయ్. తనే ఆడదయి, స్వర్ణే మగవాడయి ఉంటే ఈ రాత్రి బుద్ధిగా ఒళ్ళప్పగించి పడుకునేవాడు. కాని కోరిక లేనిదే కాపురం చేయడం మగవాడివలన కాదే? భగవంతుడు పురుష జాతికిచ్చిన ఈ వరం తనకు ఈ సమయంలో శాపంగా మారిందని అనుకున్నాడు అజయ్.

"స్వర్ణా!"

"ఊ"

"నా పి.జి పూర్తయేవరకు పిల్లలు వద్దనుకుంటున్నాను. నీకు తెలుసో తెలియదో? దాదాపు ఏ పద్ధతి పూర్తి ఫలితాన్నివ్వవు. పిల్స్ అయితే నైంటీనైన్ పర్సంట్ ఎఫెక్టివ్. రెగ్యులర్‌గా వేసుకుంటే చాలు. అవి కూడ మొదటి నెల ఫెయిల్ అవచ్చు. నెక్స్ట్ టైమ్ నీకు పీరియడ్స్ రాగానే మొదలు పెట్టు. ఈ నెలన్నర మనము దూరంగా ఉండడం మంచిది".

షాక్ నుంచి తేరుకుని ఆలోచిస్తే ఇదంతా కుంటిసాకు లాగా అనిపించింది స్వర్ణకి.

సినిమాల్లో పాటలు పాడినట్లు తొలిరేయి మధురంగా ఉండకపోవచ్చునని, ప్రతి స్త్రీకి కొంత పెయిన్‌ఫుల్‌గా ఉండవచ్చునని ఊహించింది. కాని ఇలాంటి మానసికమయిన బాధని కలలో కూడా ఊహించలేదు స్వర్ణ.



## ఇంటర్‌వ్యూ

"నిన్న నేను పోలీసుద్యోగానికి ఇంటర్‌వ్యూకివెళ్ళి వస్తుండగా దార్లో ఓ దొంగ నన్ను పట్టుకుని ఆపి..."

"హా? ఏమైంది?"

"చేతిలో పదిరూపాయల నోటు పెట్టి అడ్వాన్స్‌గా పెట్టుకోండి' అంటూ 'మామూలు' ఇచ్చి పారిపోయాడు.

—పద్మశ్రీ (మాణిక్యారం)

తను నడిచిన నేలని ముద్దు పెట్టుకునే మహా ప్రేమికుడిని ఆశించ లేదే? మొదటి రాత్రి తనను ముద్దుపెట్టుకుని పక్కన చేరే సగటు మొగుడిని పొందే అదృష్టం కూడ తనకి లేకపోయిందా? అని బాధ పడింది స్వర్ణ.

ఎంతో అపురూపమైన, అందరూ కోరుకునే అప్సరసగా ముద్ర వేయబడ్డ స్వర్ణ ఆత్మాభిమానం పూర్తిగా దెబ్బతింది. తన తప్పు ఏమీ లేకపోయినా ఎక్కడో తన తప్పుందేమోననిపించ సాగింది.

అజయ్ చెప్పినట్లు చేస్తే 45 రోజుల్లో తనకి మొదటి రాత్రి రావచ్చనుకుంది. స్వర్ణ తనమీద తనే జాలి పడుతూ.

* * *

"డాడీ!"

"ఏం తల్లీ!"

"నాకు ఈరోజే ఒహాయా స్టేట్ యూనివర్శిటీ నుంచి ఎమ్.ఎస్ ప్రోగ్రాంలోనికి అడ్మిషను, అసిస్టెం






ఎవడు

"మన పెళ్ళికి ముందు ఎవడ్నో కాలేజీ వెధవ ప్రేమించాడన్నావ్‌గా? మరి వాడ్నే తాళికట్టమనక పోయావా?"

"చాల్లెండి సంబడం. నాకు తాళికట్టింది ఆ వెధవే!"

"ఆ???"

— సర్వా సుబ్రహ్మణ్యం (కాకినాడ)





## అడ్డులేదు

"ఫోనొచ్చాక వచ్చిన ఫస్ట్ కాల్ ఇది. నువ్ లిఫ్ట్ చేయి కాంతం —" ప్రేమగా అన్నాడు భర్త.

"అలాగే నండీ... హలో"

"హల్లోవ్ కాంతం డాలింగ్. అబ్బ! నీ ఇంటికి ఫోన్ వచ్చేసింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతావన్నమాట! అమ్మయ్య! ఇక మన వ్యవహారానికి అడ్డేలేదు ఫో — ఇహిహిహీ".

"?!!!!!?"

—పెనుమాక దేవానంద్
(ధర్మవరం)

ట్షిప్ వచ్చింది".

"కంగ్రాచ్యులేషన్స్! రిజక్ట్ లెటరు పంపించావా?"

"లేదు డాడీ! అక్సప్ట్ చెయ్యాలను కుంటున్నాను.

"కొత్తగా పెళ్ళయి ఆర్నెల్లయినా కాలేదు. అజయ్ కి కనీసం విజిటర్స్ వీసా అయినా దొరకడం కష్టం. నీకు స్టేట్స్ చూడాలని ఉంటే అజయ్ చదవయ్యాక మీ ఇద్దరు వెళ్ళండి. మిమ్మల్ని హనీమూన్ కి పంపించే అవకాశం నాకెలాగూ రాలేదు".

"నీకు ఎలా చెప్పాలో నాకు తెలియటం లేదు డాడీ! అజయ్ కి నేను అక్కరలేదు." కళ్ళలో నీళ్ళు తిరుగుతు ఒడగా అంది స్వర్ణ.

"బాధపడకు తల్లీ! హనీమూన్ కాప్సిల్ అయిందనేనా! ఫైనల్ పి.జిలో ఎంత పని ఉంటుందో నాకు తెలుసు. ఈ ఒక్క సంవత్సరం ఓపిక పట్టు. తరువాత ఆరు నెలలు దేశాలన్నీ తిరిగి వత్తురు కాని."

"యు డోంట్ అండర్ స్టాండ్ మై సిట్యూయేషన్ డాడీ!"

"వాటీజ్ ఇట్ డియర్?"

"ఆయామ్ స్టిల్ ఎ వర్జిన్, డాడీ!"

కూతురు పెళ్ళయినా ఇంకా కన్యగానే ఉందని తెలియగానే నిర్ఘాంత పోవడం జానకిరాంగారి వంతయింది.

"డుయు థింక్ హి ఈజ్ ఇంపొటెంట్?" కాసేపటికి తేరుకుని మెల్లగా అడిగారు జానకిరాంగారు.

"నో డాడీ! హి ఈజ్ ఇన్ లవ్ విత్ హిజ్ ఆంటీ శీల"

"శివ! శివ! అదేం మాట తల్లీ! ఆమె అతని తల్లి లాంటిది. అతన్ని పెంచి పెద్దచేసింది. మదర్ ఇమేజ్ చాలామందికి ఉంటుంది. దాన్నిలా తప్పుగా అర్థం చేసుకోకూడదు. ఫిజికల్ ఆర్ సైకలాజికల్ రీజన్స్ వల్ల అబ్బాయి నీకు దగ్గర కాలేకపోయి ఉండవచ్చు. నేను మాట్లాడతాను."

"నీ సంతృప్తి కోసం మాట్లాడాలంటే మాట్లాడు డాడీ! కాని నేను చెప్తున్న విషయం మామూలు మదర్ ఇమేజ్ కాదు డాడీ! అజయ్ ప్రపంచం శీల చుట్టూనే ఉంది. అతని కళ్ళలో ఆమె పట్ల అనంతమైన ప్రేమ తొణికిసలాడుతూ ఉంటుంది. నువ్వు కానుకగా ఇచ్చిన స్కూటరుమీద అజయ్ తోపాటు నేను ఒక్కసారి కూడా కూర్చోలేదు డాడీ!


వారిద్దరు గంటలకొలదీ తిరిగివస్తే నేను ఇంట్లో పని పాటలు, వంటవార్పు చేసేదాన్ని. నువ్వు నా బర్త్ డేకి కొనిపెట్టిన పచ్చలసెట్ ఆమెకి ఇవ్వమంటే ఇవ్వలేదని మరురోజు నువ్వు మాకిచ్చిన జాయింట్ అకౌంటులో మంచి డబ్బు తీసి కొనిపెట్టాడు డాడీ! నా అనుమానాలు ఉత్త అనుమానాలు కాదని మొన్ననే ఋజువైంది డాడీ! చూడకూడని దృశ్యాన్ని నా కళ్ళతోనే చూడవలసి వచ్చింది. వాళ్ళ పారవశ్యంలో వాళ్ళు కనీసం నన్ను గమనించనయినా లేదు: అందుకే వాళ్ళకి అంతగా ఇష్టం లేకున్నా, నిన్నుచూడాలని ఉందని చెప్పి ఇక్కడికి వచ్చేశాను."

"అజయ్ ఎవరినో ప్రేమించి ఆమెని పొందలేకపోయి ఉంటే, ఓర్పుతో నన్ను ప్రేమించగలిగే వరకు వేచియుండేదాన్ని. లేదా ఎవరితోనో ఎఫయిర్ ఉండి ఉంటే, క్షమించి ఉండేదాన్ని. కానీ ఈ రెండూ కలిసినపుడు అతని ప్రేమని పొందగలనన్న నమ్మకం నాకు లేదు డాడీ! సమయం మించిపోకుండానే సరయిన నిర్ణయం తీసుకోవాలనుకున్నాను. అందుకే స్టేట్స్ వెళ్ళడానికి నిర్ణయించుకున్నాను. ఈ విషయంలో ఎవరి సహాయం లేకుండా నా స్వశక్తిమీద ఆధారపడగలనని నిరూపిస్తాను డాడీ! టిక్కెట్టుకి కూడ ఈ రోజు బాంక్ లోనుకి అప్లయి చేసాను. తొమ్మిది నెలల్లో సమ్మర్ వెకేషన్ కి తిరిగి వస్తాను. అజయ్ మనసు మార్చుకుని నాతో కాపురం చెయ్యదలుచుకుంటే సరేసరి. లేకుంటే పెళ్ళి రద్దు చేయడానికి ప్రయత్నాలు చేయవచ్చు. ప్రస్తుతం అజయ్ ఉన్న పరిస్థితిలో తనకీ తొమ్మిది నెలల టైము అవసరం అనుకుంటాను. అతని నిర్ణయం అనుకూలంగా ఉంటే మరొక తొమ్మిది నెలల్లో చదువు పూర్తి చేసుకుని తిరిగివచ్చి అతనితో కలిసి ఉంటాను. లేకుంటే నా చదువు పూర్తి చేసుకుని నా కాళ్ళమీద నిలబడ్డాక నన్ను నన్నుగా ప్రేమించి పెళ్ళాడ గలిగే వ్యక్తి కోసం ఎదురు చూస్తాను. పెళ్ళయినంత మాత్రాన ఆడపిల్ల జీవితం అంతం అయిపోయిందని, ఇక ఆమెని ఎలా ట్రీట్ చేసినా ఫరవాలేదనుకునే ఉద్దేశాలు నిజం కాదని రుజువు చేస్తాను. ఈ విషయం అమ్మ ఎలా అర్థం చేసుకుంటుందో నాకు తెలియదు. అందుకే ముందుగా అమ్మకి చెప్పలేకపోయాను. ఐ నీడ్ యువర్ మోరల్ సపోర్ట్ డాడీ! కెన్ యు గివ్ మి? మిమ్మల్ని ఏ రకంగా నయినా డిసప్పాయింట్ చేసి ఉంటే నన్ను క్షమించు డాడీ!"

"నువ్వే నన్ను క్షమించాలి తల్లీ! నీకు ఈ పెళ్ళి చేసి నిన్నీ రంపపు కోతకి గురిచేసినందుకు ఈ సంఘం, పరువు, ప్రతిష్ఠలు, కట్టుబాట్లు కన్నా నా కూతురు వయిన నువ్వు ఎక్కువ తల్లీ! మీ అమ్మ ఛాదస్తం మనిషి. ఏమన్నా ఏమనుకోకు. నువ్వు మా ఇద్దరి బహిః ప్రాణం. నిన్ను వదిలి తొమ్మిది నెలలు ఉండాలంటే ఇప్పటినుంచే దిగులుగా ఉంది. కానీ... బహుశ ఇది నేను చేసిన తప్పుకి శిక్ష అనుకుంటాను" జానకిరాం గారి కళ్ళలోంచి కూతురి మీద ప్రేమ కన్నీటి బొట్లుగా రాలింది.

✻

అంకితం:
నాపై అపరిమిత విశ్వాసముంచిన మా నాన్నగారు శ్రీ పేరి గోపాలకృష్ణమూర్తిగారి పవిత్రాత్మకి... ప్రేమతో — అమ్మలు.






## పెళ్ళికోసం

"ఏమయ్యా పేరయ్యా? పెళ్ళికి ముందు వరుడు కలెక్టరన్నావ్? ఇప్పుడేమో బిల్ కలెక్టర్ అంటున్నావ్?"

"వెయ్యబద్ధాలాడి ఒక పెళ్ళి చెయ్యమన్నారు. నేనీ పెళ్ళికి ఒక అబద్ధమే కదా ఆడాను."

— మల్లిపూడి నాగేశ్వరరావు
(కుమారదేవం)

